**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: email@cpimap.com

**తేది: 21.12.2011**

**శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారు**
గౌరవ ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం విడుదల జేస్తున్నాం. – జె. జయరాం, ఆఫీస్ కార్యదర్శి

**విషయము :** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పూల్‌చేసి, నోడల్ ఏజెన్సీలకు కేటాయించి ఖర్చు చేయడం గురించి...

ఆర్యా,

రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను శాఖల వారిగా కేటాయిస్తున్నందున నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. దళిత, గిరిజనులకు ప్రయోజనం లేని రంగాలకు ఖర్చు చేస్తున్నారు. కొన్ని శాఖలు కేటాయింపులే చేయడం లేదు. మరి కొన్ని శాఖలు కేటాయించినా ఖర్చు చేయడం లేదు. ఈ విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లక్ష్యం నేరవేరడం లేదు.

2011–12 సంవత్సరం రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో సబ్‌ప్లాన్ ప్రకారం అన్ని శాఖల్లో ఎస్సీలకు రు.7,000 కోట్లు, ఎస్టీలకు రు.3,250 కోట్లు ప్రతిపాదలను చేశారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు ప్రయోజనం లేని రంగాలకు అధికంగా కేటాయింపులు ఉన్నాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల్లో జలయజ్ఞానికి రు.2,000 కోట్లు, హుస్సేన్‌సాగర్ ఆధునీకరణకు రు.10 కోట్లు, మెట్రో రైలు నిర్మాణానికి రు.28 కోట్లు, ఓటర్‌రింగ్‌రోడ్డు నిర్మాణానికి రు.104 కోట్లు ఇతర రంగాలకు కేటాయింపులు దాదాపు రు.3 వేల కోట్లు, గిరిజన సబ్‌ప్లాన్‌లో రు.800 కోట్లు వారి ప్రయోజనం లేని రంగాలకు కేటాయించారు.

కావున 2012–13 సంవత్సరం బడ్జెట్ కేటాయింపులను 2011 జనాభా లక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీలకు కేటాయించాలి. దళిత, గిరిజనులకు అవసరమైన రంగాలకు నోడల్ ఏజెన్సీలో ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

*అభివందనములతో...*

**(బి.వి.రాఘవులు)**
రాష్ట్ర కార్యదర్శి